ఐటీఆర్‌లో తెలంగాణ అగ్రపథం

- పన్ను చెల్లింపుల్లో దేశానికే ఆదర్శం
- రిటర్నులు 24.75% వృద్ధి
- 21.58 లక్షల నుంచి 26.92 లక్షలకు చేరిక
- మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): ఆదాయ పన్ను చెల్లింపుల్లో తెలంగాణ అగ్రపథాన నిలిచింది. 2019-20తో పోలిస్తే గత ఏడాదిలో 24.75% వృద్ధిరేటును నమోదు చేసింది. ఇది దేశంలోనే అత్యధిక వృద్ధిరేటు. సోమవారం లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీ రంజిత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణలో ఆర్థిక, సాంకేతిక వృద్ధి, ఉద్యోగ అవకాశాలు పెరగడం, ఉత్తమ పన్ను విధానాల వల్ల ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)లు గణనీయంగా పెరిగినట్టు ఆమె అంగీకరించారు. తెలంగాణలో 2019-20లో 21.58 లక్షలుగా ఉన్న ఐటీ రిటర్నుల సంఖ్య 2022-23లో 26.92 లక్షలకు చేరింది. నాలుగేండ్లలోనే ఐటీ రిటర్నులు 5.34 లక్షలు (24.75 శాతం) పెరిగాయి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా మొత్తం 6.78 కోట్ల ఐటీ రిటర్నులు దాఖలవగా.. 2022-23లో వాటి సంఖ్య 7.78 కోట్లకు చేరింది. వీటితో పోలిస్తే తెలంగాణ 10 శాతం అధిక వృద్ధిరేటును నమోదు చేసింది.

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ మైదానంలో పెద్ద సంఖ్యలో సమావేశమైన ఆటో డ్రైవర్లు

సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న ఆటోడ్రైవర్లు

గిరాకీ లేక కిస్తీలు కడ్తలేం

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో మా ఆటోలు వెలవెల
- సర్కారు నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని డిమాండ్
- తమనూ ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు
- రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, నిరసనలు

సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట ధర్నా చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 18: ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో తమ బతుకులు రోడ్డున పడ్డాయని ఆటో కార్మిక కుటుంబాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. పెరిగిన డీజిల్ ధరలతో ఇప్పటికే సతమతమవుతున్న తమపై ప్రభుత్వ నిర్ణయం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారిందని వాపోతున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ అదే సమయంలో తమకూ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఆటోలకు ఉన్న కాస్త గిరాకీ పోయిందని, సర్కార్ నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాయి. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఆటోవాలాలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ర్యాలీలు చేసి, రోడ్లపై బైఠాయించారు.

కొనసాగుతున్న ఆందోళనలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. జగిత్యాల డీజిల్ ఆటో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ దాకా భారీ ర్యాలీ తీశారు. కరీంనగర్ జిల్లా చొప్పదండిలో, గొల్లపల్లిలో ఆటో యూనియన్ సభ్యులు నిరసన తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కామారెడ్డిలో ఆటో యూనియన్ ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సీఎస్ఐ గ్రౌండ్‌లో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి.. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవోకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మంది రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రూ.వేల ఫైనాన్స్‌లు తీసుకొచ్చి వాహనాలు కొనుగోలు చేసిన కార్మికులు వాటిని నడపలేక.. ఆటో ఫైనాన్స్ కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఆటోవాలాలు నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నేరేడుచర్ల, మునుగాల, భువనగిరి, రామన్నపేటలో ఆటో కార్మికులు ధర్నా, రాస్తారోకో చేశారు. తమకు నెలకు రూ.15 వేల జీవన భృతిని ఇవ్వాలని కోరుతూ తాసీల్దార్లకు వినతి పత్రం అందజేశారు. జనగామ జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్‌తోపాటు కారు డ్రైవర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాల ఆటోడ్రైవర్లు కలిసి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

రోజూ రూ.1000 ఆదాయానికి గండి

- ఆదుకోవాలని మంత్రి పొన్నంకు బీఎంఎస్ వినతి

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్ల ఆదాయానికి రోజు రూ.1000 వరకు గండి పడిందని బీఎంఎస్ అనుబంధ తెలంగాణ స్టేట్ ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ ఆందోళన వ్యక్తంచేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోడ్రైవర్లు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, వారికి ఇబ్బంది కలుగకుండాచర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఈ మేరకు సంఘం నాయకులు సోమవారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే ఓలా, ఉబర్, ర్యాపిడో తదితర వాటివల్ల ఆటోలకు గిరాకీ తగ్గిపోయిందని, తాజాగా మహాలక్ష్మి పథకంతో ఉన్న కాస్త గిరాకీ కూడా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తన నిర్ణయంపై సమీక్ష నిర్వహించి, ఆటోడ్రైవర్లకు నష్టం జరుగకుండాచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో దోర్బల భాస్కర్‌శర్మ

యాదగిరిగుట్టలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 18: ముక్కోటి(వైకుంఠ) ఏకాదశిని పురస్కరించుకుని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రంలో ఏర్పాట్లపై ఆలయ అధికారులు దృష్టి సారించారు. ఈ నెల 23న స్వామి వారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్న నేపథ్యంలో ఉత్తర రాజగోపురం ముందు గల మాఢ వీధుల్లో చుట్టూ తాత్కాలిక గ్రిల్స్ బిగించనున్నారు. ఈ మేరకు సోమవారం ఆలయ డీఈవో దోర్బల భాస్కర్‌శర్మ, ఆలయ ఈఈ దయాకర్‌రెడ్డి, ఏఈవో గట్టు శ్రవణ్‌కుమార్ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్వామి ఉత్తర ద్వార దర్శనానికి వీవీఐపీ, వీఐపీతోపాటు సాధారణ భక్తుల తాకిడి పెరుగనున్న నేపథ్యంలో ప్రత్యేక లైన్లు ఏర్పాట్లు చేస్తున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని వెల్లడించారు. ముక్కోటి ఏకాదశి పూర్తైన అనంతరం గ్రిల్స్‌ను తొలగించనున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా ఇందూర్‌పల్లిలో ఆర్టీసీ బస్సును అడ్డుకుంటున్న మహిళలు, స్థానికులు

బస్సు ఆపలేదని మహిళల ఆగ్రహం

ఆదిలాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ జిల్లా ఇందూర్‌పల్లిలో మహిళలు ఆర్టీసీ బస్సును అడ్డుకున్నారు. సోమవారం భీంపూర్ మండలం కరంజి (టీ) నుంచి ఆదిలాబాద్‌కు వస్తున్న బస్సు ఎక్కడానికి మహిళలు, స్థానికులు ప్రయత్నించారు. అయితే.. ఇందూర్‌పల్లిలో మహిళలు ఎక్కువగా ఉండటంతో డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయారు. డ్రైవర్ నిర్లక్ష్యాన్ని గమనించిన మహిళలు తిరుగు ప్రయాణంలో బస్సును అడ్డుకున్నారు. తాము పనుల కోసం ఆదిలాబాద్‌కు పోదామనుకుంటే బస్సు ఎందుకు ఆపలేదని నిలదీశారు. ఆదిలాబాద్ డీఎంకు ఫిర్యాదు చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ప్రయాణికులు ఉన్న విషయాన్ని గమనించలేదని డ్రైవర్ స్థానికులకు క్షమాపణలు చెప్పి.. ఇక నుంచి ఇక్కడ బస్సు ఆపుతామని తెలుపడంతో వారు శాంతించారు.

జిల్లా కార్మికశాఖ అధికారి సాయిబాబా, ఆయన కుమారుడు దామోదర్

ఏసీబీకి చిక్కిన జిల్లా కార్మికశాఖ అధికారి

- 25 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తండ్రీకొడుకులు

నిర్మల్ టౌన్, డిసెంబర్ 18: నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం కార్మికశాఖ సహాయ అధికారి సాయిబాబా రూ.25 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిర్మల్ జిల్లా కడెం మండలం పెద్దబెల్లాల్‌కు చెందిన గంగన్న తల్లి మూడు నెలల క్రితం మృతి చెందింది. ఆమె కార్మిక శాఖలో పనిచేస్తుండటంతో.. కార్మికశాఖ నుంచి ఆమెకు రూ.1.30 లక్షల బీమా మంజూరు చేయాలని గంగన్న అధికారిని సంప్రదించాడు. ఫైలుపై సంతకం చేయాలంటే 30 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. రూ.25 వేలు ఇస్తానని ఒప్పుకున్న గంగన్న.. ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు తెలిపాడు. వారి సూచనల మేరకు సోమవారం మధ్యాహ్నం నిర్మల్ పట్టణం ప్రియదర్శినినగర్‌లోని సాయిబాబా ఇంటికి గంగన్న డబ్బులు తీసుకొని వెళ్లాడు. ఇంట్లో ఉన్న అధికారి తన కుమారుడు దామోదర్‌కు డబ్బులు ఇవ్వాలని సూచించాడు. దమోదర్‌కు డబ్బులు ఇస్తుండగా కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి పట్టుకున్నారు.

నాపై కేసును కొట్టేయండి

- హైకోర్టులో మల్లారెడ్డి పిటిషన్

హైదరాబాద్, డిసెంబర్ 18, (నమస్తే తెలంగాణ): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కేశవాపురంలో గిరిజనుల భూముల వ్యవహారంపై ఎమ్మెల్యే మల్లారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆ భూములు అన్యాక్రాంతమయ్యాయన్న ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరారు. ఈ పిటిషన్ జస్టిస్ కే సురేందర్ ఎదుట విచారణకు రావడంతో.. ఎమ్మెల్యేలు, ఎంపీలపై నమోదైన కేసులను తాను విచారణ చేపట్టబోనని ఆయన స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులపై నమోదైన కేసులను విచారించే న్యాయమూర్తికి ఎమ్మెల్యే మల్లారెడ్డి పిటిషన్‌ను నివేదించాలని రిజిస్ట్రీని ఆదేశించారు.



రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో కమ్మేసిన పొగమంచు

చలి గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు

- పడిపోతున్న పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు
- మూడు రోజుల్లో మరింత చలి తీవ్రత
- ఉదయం వేళ కురుస్తున్న పొగమంచు

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): తెలుగు రాష్ట్రాల్లో చలి పెరుగుతున్నది. వచ్చే మూడు రోజులు చలి మరింత ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. తెలంగాణలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్ జిల్లా నెరడిగొండలో 12.3 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 13.1, సిద్దిపేట జిల్లా కొండపాకలో 13.5, జగిత్యాల జిల్లా మల్లాపూర్‌లో 13.6, మంచిర్యాల జిల్లా జిన్నారంలో 13.9, పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో 13.9, మెదక్ జిల్లా దామరంచలో కనిష్ఠ ఉష్ణోగ్రత 14.3 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆదివారం నుంచి పగటి పూట కూడా చలి గాలులు వీస్తున్నాయి. వచ్చే రెండు రోజులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 11 నుంచి 15 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. తెలంగాణవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో ఉదయం వేళల్లో పొగమంచు కురుస్తున్నది. ప్రధాన రహదారులపై పొగమంచు కారణంగా వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి. ఏపీలో కూడా చలి తీవ్రత ఎక్కువగా ఉంది. రెండురోజులపాటు దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. గ్రేటర్‌లో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. సోమవారం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 16.7 డిగ్రీలుగా, గాలిలో తేమ 36 శాతంగా నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

పోస్టల్ స్టాంప్‌పై సర్వాయి పాపన్న చిత్రం

- ఇటీవలనే తపాలాశాఖ విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రంతో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంప్‌ను ఇటీవల విడుదల చేసింది. పాపన్న.. గోల్కొండ నవాబులపై తిరుగుబాటు చేసి, కేవలం 12 మంది సైనికులకు శిక్షణ ఇచ్చి, తర్వాత 1,260 మందిని సైన్యంగా మార్చుకొని యుద్ధం చేసి గోల్కొండ కోటను జయించిన విషయం తెలిసిందే. నల్లగొండ జిల్లాలోని ఎన్నో కోటలను కూడా సర్వాయి పరిపాలించారు. బహుజన చక్రవర్తిగా ఖ్యాతి గడించారు. తెలంగాణ వీరుడు పాపన్నగౌడ్ చిత్రంతో పోస్టల్ స్టాంప్ విడుదల చేయాలని కేంద్రం గత ఏడాది నిర్ణయించింది. ఆ పోస్టల్ స్టాంపులను తపాలా శాఖ రూపొందించగా, వాటిని కేంద్రం తాజాగా విడుదల చేసింది.

నామాలపాడు కలవ్య స్కూల్‌లో నీళ్ల కోసం ట్యాంకర్ వద్ద బారులు విద్యార్థినులు

ఏకలవ్య పాఠశాలలో నీటికొరత

- ట్యాంకర్ వద్ద విద్యార్థినుల బారులు

బయ్యారం, డిసెంబర్ 18: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడులోని ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థినులను నీటి కొరత తీవ్రంగా వేధిస్తున్నది. పాఠశాల ప్రిన్సిపాల్ రవిబాబు మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో సుమారు 240 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ఐదు రోజులుగా నీరు లేక బాలికలు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇంత మందికి సరిపడా నీటి సౌకర్యం లేకపోవడంతో మిషన్ భగీరథ నీటిని వాడుతున్నామని, భగీరథ నీరు సరిపోని సమయంలో పంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా నీటిని తెప్పించి వారి అవసరాలు తీరుస్తున్నామని చెప్పారు.

ఇద్దరు మెడికోలను బలిగొన్న పొగమంచు

- మహారాష్ట్ర సరిహద్దు వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్

కొగిల డేవిడ్‌రాజ్, చిప్పల బాలసాయి(ఫైల్)

ఎదులాపురం/ముంబై, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): పొగమంచు ఇద్దరు మెడికోలను బలితీసుకున్నది. మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా పాండ్రకోడ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదిలాబాద్ రిమ్స్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. వరంగల్‌కు చెందిన కొగిల డేవిడ్‌రాజు(22), ఏపీలోని కృష్ణా జిల్లాకు చెందిన చిప్పల బాలసాయి(23)తో పాటు యశ్వంత్‌రెడ్డి, అమృతరాజ్, సాయికిరణ్, చరణ్‌దీప్ ఆదివారం సాయంత్రం రిమ్స్ నుంచి మూడు బైక్‌లపై పాండ్రకౌడలో ఉన్న దాబాలో భోజనం చేయడానికి వెళ్లారు. విందు అనంతరం తిరిగి ఆదిలాబాద్‌కు వస్తుండగా, పాండ్రకౌడ టోల్‌ప్లాజ్ వద్ద ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొట్టింది. మంచు అధికంగా ఉండటంతో ఆగి ఉన్న లారీ కనబడక ఢీకొట్టినట్టు తెలుస్తున్నది. బైక్ నడుపుతున్న బాలసాయి అక్కడిక్కడే మృతి చెందగా, డేవిడ్‌రాజ్‌ను రిమ్స్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే సోమవారం ఉదయం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సూపరింటెండెంట్ అశోక్, వైద్యులు ఘటనా స్థలానికి వెళ్లారు. మృతదేహాల వద్ద వైద్యవిద్యార్థులు, ప్రొఫెసర్లు, వైద్యసిబ్బంది, మిత్రులు నివాళులర్పించారు. ప్రత్యేక వాహనంలో స్వస్థలాలకు తరలించారు.

యూ ఐ గ్రీన్ మెట్రిక్‌లో కేయూకు చోటు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 18: కాకతీయ విశ్వవిద్యాలయానికి మరో కీర్తి కిరీటం దక్కింది. '2023 యూ ఐ గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్'లో కాకతీయ వర్సిటీ 600వ ర్యాంకు సాధించింది. దేశంలోని విశ్వవిద్యాలయాల్లో 29వ స్థానంలో, తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో మొదటి స్థానంలో, తెలుగు రాష్ట్రాల పరంగా 2వ స్థానంలో నిలిచి సత్తాచాటింది. దీనికి సంబంధించిన సర్టిఫికెట్ యూఐ గ్రీన్ మెట్రిక్ ఛైర్‌పర్సన్ నుంచి మెయిల్‌లో అందినట్టు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ స్థాయి 600వ అత్యంత స్థిరమైన విశ్వవిద్యాలయంగా ర్యాంక్ పొందిందని, పర్యావరణ సుస్థిరత, బాధ్యతాయుతమైన క్యాంపస్ నిర్వహణపై దృష్టి సారించిన ప్రయత్నాలకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రమేశ్ అభినందించారు.

దొంగను పట్టించిన నిద్ర

- చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకున్న గ్రామస్థులు

బంగారు ఆభరణాలతో పట్టుబడిన దొంగ

బాన్సువాడ రూరల్, డిసెంబర్ 18: దొంగతనానికి పాల్పడి.. నిద్రలోకి జారుకొని ఓ దొంగ గ్రామస్థులకు చిక్కిన ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లంక్యాంపులో జరిగింది. వివరాల్లోకి వెళితే.. బోర్లంక్యాంపు గ్రామానికి చెందిన కుర్మ రాజు దంపతులు ఆదివారం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికెళ్లారు. తాడ్వాయి మండలం కనకల్ గ్రామానికి చెందిన బత్తుల మోహన్ ఆదివారం అర్ధరాత్రి రాజు ఇంట్లో చొరబడి, బీరువాను ధ్వంసం చేసి ఆరు తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసి, ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. దారి మధ్యలో నిద్ర రావడంతో గ్రామ సమీపంలోని ఓ చెట్టు కింద నిద్రకు ఉపక్రమించి, గాఢ నిద్రలోకి జారుకున్నాడు. సోమవారం ఉదయం 5 గంటలకు రాజు రాగా, ఇంటి తాళాలు పగులకొట్టి ఉండటం, బీరువా ధ్వంసం చేసి ఉండటాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు ఇంటిని పరిశీలించి వివరాలు నమోదు చేసుకొని వెళ్లారు. ఉదయం 6 గంటలకు గ్రామానికి చెందిన కొందరు యువకులు వాకింగ్‌కు వెళ్లగా, చెట్టు కింద నిద్రపోతున్న మోహన్ అనుమానాస్పదంగా కనిపించగా, అతడిని లేపి ప్రశ్నించారు. పొంతనలేని సమాధానం చెప్పడంతో అతడిని తనిఖీ చేయగా, చోరీకి గురైన ఆరు తులాల బంగారు ఆభరణాలు దొరికాయి. మోహన్‌ను పోలీసులకు అప్పజెప్పారు. చోరీకి గురైన సొత్తు దొరకడంతో కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు.

పురపాలక సంఘం, సిరిసిల్ల
జిల్లా : రాజన్న సిరిసిల్ల
E-PROCUREMENT TENDER NOTICE

No. E1/SRCL/e-proc.24/2023-24, **Dt: 16-12-2023**

పురపాలక సంఘం, సిరిసిల్ల కమిషనర్ గారిచే ఇ-ప్రోక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్ పిలువడం జరిగినది. **1) సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు గర్భిణీ స్త్రీల కొరకు మరియు రిపోర్ట్స్ ఇచ్చు కౌంటర్ల కొరకు పార్టిషన్ చేయుటకు:** రూ.27.00 లక్షలు, **2) మొత్తం పనులు:** (1), **3) బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది & సమయం:** తేది: 16-12-2023 @ 05:00 PM, **4) బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం:** తేది: 20-12-2023 @ 04:00 PM. ఇతర వివరముల కొరకు www.tender.telangana.gov.in వెబ్ సైట్ ను సంప్రదించగలరు.

సం/- కమిషనర్
DIPR RO No.8747-PP/CL/Advt/1/2023-24, Dt: 18/12/2023 పురపాలక సంఘం, సిరిసిల్ల

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం : పాల్వంచ
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

టెండరు ప్రకటన నెం. **E/MGF/938/2023, తేదీ: 18.12.2023** ప్రకారం మున్సిపల్ జనరల్ ఫండ్స్ క్రింద మున్సిపల్ కమిషనర్, పాల్వంచ మున్సిపాలిటీవారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ క్రింద టెండర్లు కోరుతున్నారు. పనుల వివరాలు దిగువ విధంగా వున్నవి: **1. మొత్తం పనుల సంఖ్య:** MGF ఫండ్స్-01 నెం. **అంచనా మొత్తం: రూ. 5.00 లక్షలు. 2. బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ ప్రారంభ తేది:** 19.12.2023న ఉ॥ 11.00 గం. **3. బిడ్ డాక్యుమెంట్ల దాఖలుకు ముగింపు తేది:** 27.12.2023న సా॥ 4.30 గం. **4. సాంకేతిక బిడ్ తెరచు తేది:** 27.12.2023న సా॥5.00 గం. **5. ఆర్థిక బిడ్ తెరచు తేది:** 27.12.2023న సా॥ 5.30 గం. **6. సంప్రదించు అధికారి పేరు మరియు చిరునామా:** మున్సిపల్ కమిషనర్, పాల్వంచ మున్సిపాలిటీ, సెల్ నెం. 9849905884.

DIPR RO.No. 8762-PP/CL/ADVT/1/2023-24, Dt: 18.12.2023 సం/- మున్సిపల్ కమిషనర్, పాల్వంచ

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
CIN No. U40109TG2000SGC034119
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

పని పేరు: TSNPDCLలోని వివిధ ఆపరేషన్‌కు సర్కిళ్ళకు 8.0m/140Kgs, 9.1m/280Kgs మరియు 11.0m/365 Kgs PSCC పోల్స్ తయారీ మరియు సరఫరా. EMD: కోట్ చేసిన విలువలో 2% కాంట్రాక్ట్ కాలము: 12 నెలలు, టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ తేది: 20-12-23 నుండి 19-01-2024, 17.00 గంటల వరకు. టెండరు దాఖలు తేది ఆన్‌లైన్ & ఆఫ్‌లైన్: 20-01-24, 13.00 గంటల వరకు. సాంకేతిక బిడ్ తెరుచు తేది: 22-01-24, 11.00 గంటలకు. ధర బిడ్ తెరచు తేది: 23-01-24, 11.00 గంటలకు. సవివరమైన టెండరు ప్రకటనకు సంబంధించి తదుపరి వివరాల కొరకు **www.tsnpdcl.in** మరియు **www.tender.telangana.gov.in** దర్శించండి.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్/P & MM, NPDCL/వరంగల్

సంక్షిప్త టెండరు ప్రకటన నం. 46/23-24 ఆఫ్ DEE/OP/నిజామాబాద్
స్పెసిఫికేషన్ నం. 01 & 02 ఆఫ్ నిజామాబాద్ డివిజన్

ఆపరేషన్ సర్కిల్ నిజామాబాద్, నిజామాబాద్ డివిజన్‌లో వివిధ విద్యుత్ పనుల కొరకు నిజామాబాద్ జిల్లా (గతంలోని) TSNPDCL నమోదిత కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. పనుల వివరాలు మరియు ఇతర సమాచారాన్ని మా వెబ్‌సైట్ **www.tsnpdcl.in** నుండి పొందవచ్చును.

సం/- డివిజినల్ ఇంజినీర్ ఎలక్ట్రికల్, ఆపరేషన్, నిజామాబాద్.

టెండరు ప్రకటన నం. T-10/2023-24 ఆఫ్ DE/OP/వైరా
స్పెసిఫికేషన్ నం. 01/2023-24 & 02/2023-24

దిగువ పనుల కొరకు ఏజెన్సీ ఖరారు చేయుటకు TSNPDCL నమోదిత కాంట్రాక్టర్ల అందరి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. 1) వైరా డివిజన్, వైరా సబ్ డివిజన్‌లోని వైరా టౌన్ సెక్షన్ వద్ద 33KV తల్లాడ నుండి వైరా (33KV తల్లాడ ఫీడర్ పై 33KV మిడిల్ పోల్స్ మరియు AB స్విచ్‌లు స్థాపన కొరకు అంచనా ప్రతిపాదన (T-2301-01-04-02-01-015) & ii) ఖమ్మం సర్కిల్, వైరా డివిజన్‌లో 33KV బోనకల్ ఫీడర్‌లోని వివిధ ప్రదేశాల వద్ద లూజ్ లైన్స్ రీఫ్టింగింగ్ మరియు రోడ్ క్రాసింగ్ కొరకు పోల్స్, మిడిల్ పోల్స్ స్థాపన కొరకు అంచనా ప్రతిపాదన (T-2301-01-04-02-03-013